# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక


MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 75 సోమవారం 17, నవంబర్ 2025 పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


# రేవంత్ రెడ్డి పవర్ ఫుల్

**తిరుగులేని నేతగా ఎదిగిన సీఎం**
**అధిష్ఠానం నుంచి ముఖ్యమంత్రికి అభినందనలు**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త జోష్ నెలకొంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిపై అధిష్ఠానంలోనుంచి వస్తున్న అభినందనలు, సూచనలు - ఆయన పార్టీలోనూ తిరుగులేని నేతగా స్థిరపడుతున్నారనే భావనను బలపరుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు, నాయకత్వం నుంచి వచ్చిన మెసేజ్... ఇవన్నీ రేవంత్‌కి 'ఫుల్ పవర్' ఇచ్చే దిశగా ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**రేవంత్‌కి పూర్తి స్వేచ్ఛ?**

జూబ్లీహిల్స్ ఫలితాల తర్వాత ఢిల్లీలో జరిగిన చర్చలలోనూ, కాంగ్రెస్ హైకమాండ్

..మిగతా 2లో

# రేవంత్ వర్సెస్ మెస్సీ టీం

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్
తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా మార్చు
ప్రపంచానికి గ్రామీణ స్థాయి స్కిల్స్
పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్






# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో కొత్త ఊపు

పట్టు బిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
నగరంలో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ
మధ్యతరగతిలో కాంగ్రెస్ పార్టీపై సాఫ్ట్ కార్నర్
ఇదే ఊపుతో స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ సాధించిన విజయం కేవలం ఒక ఉప ఎన్నిక గెలుపుగా మాత్రమే కాకుండా, తెలంగాణ రాజకీయ సమీకరణల్లో జరుగుతున్న మార్పులకు సూచికగా విశ్లేషకులు భావిస్తున్నారు. శాసనసభ ఎన్నికలు ముగిసి ఒక్క సంవత్సరం కూడా పూర్తి కాక ముందే, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. ప్రస్తుతం పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు బిగించారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఇదే ఊపుతో స్థానిక ఎన్నికలకు పార్టీ వెళ్లబోతున్నది.

**పట్టణ ఓటరు కాంగ్రెస్ వైపు?**

జూబ్లీహిల్స్ వంటి అధిక చదువుకున్న, అవ



గాహన గల ఓటర్లున్న నియోజకవర్గంలో గెలవడం పార్టీకి వ్యూహాత్మక ప్రయోజనాన్ని అందించింది. గత రెండుసార్లు GHMC ఎన్నికల్లో

..మిగతా 2లో



# టోక్యో డెఫ్లింపిక్స్ 2025లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్

**శ్రీకాంత్ కు కోటి 20 లక్షల రూపాయల ప్రోత్సాహం - క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**
**జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచే యోచన చేస్తాము**
**హన్మకొండలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ని ప్రారంభించిన మంత్రి**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ షూటర్ ధనుష్ శ్రీకాంత్ కు తెలంగాణ ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం రూ.కోటి 20 లక్షల నజరానా ఇస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. హన్మకొండ స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభంలో మంత్రి వాకిటి శ్రీహరి ఈ ప్రకటన చేశారు. టోక్యోలో జరుగుతున్న డెఫ్లంపిక్స్‌లో హైదరాబాద్‌కు చెందిన షూటర్ ధనుష్ శ్రీకాంత్ గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు. పురుషుల విభాగంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పోటీలో ధనుష్ శ్రీకాంత్ ఈ ఘనత సాధించాడు. తెలంగాణకు చెందిన షూటర్ ధనుష్ శ్రీకాంత్ జర్మనీ సుహల్ లో 2023 లో జరిగిన

..మిగతా 2లో

# నా సోదరిని అవమానిస్తే ఊరుకోను

**లాలూ కుటుంబంలో బయటపడ్డ విభేదాలు**
**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు రోహిణి ఆచార్య ప్రకటన**
**చెల్లి అవమానాన్ని సహించలేనన్న అన్న తేజ్ ప్రతాప్**
**కుటుంబాన్ని టార్గెట్ చేస్తే పాతి పెడతానంటూ హెచ్చరిక**
**సంకేతం ఇవ్వాలంటూ తండ్రి లాలూకు భావోద్వేగ పిలుపు**
**ఆర్జేడీ ఓటమి తర్వాత మొదలైన అంతర్గత కలహాలు**


**నేషనల్‌బ్యూరో, ప్రజాస్వరం :**

బీహార్ రాజకీయాల్లో కీలకమైన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. లాలూ కుమార్తె రోహిణి ఆచార్య రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఎన్నికల ఓటమిపై ప్రశ్నించినందుకు తనను అవమానించి, ఇంటి నుంచి గెంటేశారని ఆమె ఆరోపించారు. ఈ పరిణామంపై ఆమె సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తన సోదరిని అవమానించిన వారిని "గొయ్యి తీసి పాతి పెడతా" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయానికి గల కారణాలను ప్రశ్నించిన తర్వాత తనను తీవ్రంగా అవమానించారని రోహిణి ఆరోపించారు. తన తండ్రికి కిడ్నీ

..మిగతా 2లో

# ఐబొమ్మ, బప్పం టీవీ క్లోజ్

**దమ్ముంటే పట్టుకోండని సవాల్ విసిరిన రవి**
**ఛాలెంజ్‌గా తీసుకున్న సైబర్ క్రైం పోలీసులు**
**అరెస్ట్ చేసి వెబ్‌సైట్ లాగిన్స్ వివరాలు రాబట్టి..**
**ఐబొమ్మ వైబ్‌సైట్లను క్లోజ్ చేసిన అధికారులు**
**నేడు కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్**




# తొలి టెస్టులో ఘోర పరాజయం...

**ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం**
**30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి**
**15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపు**
**డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకిన దక్షిణాఫ్రికా**
**నాలుగో స్థానానికి పడిపోయిన భారత్**
**కెప్టెన్ బవుమా, స్పిన్నర్ హార్మర్ సఫారీ విజయంలో కీలకం**




# ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

**రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం**
**రామోజీ ఫిల్మ్‌సిటీ తెలంగాణకు నాలుగో అద్భుతం అన్న సీఎం రేవంత్ రెడ్డి**
**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరు**
**తెలుగు సినిమా ఎదుగుదలలో ఆర్ఎఫ్‌సీ పాత్రను కొనియాడిన ముఖ్యమంత్రి**
**ఈనాడు, ఈటీవీ తెలుగు ప్రజల జీవితంలో భాగమయ్యాయని వ్యాఖ్య**
**రామోజీ ఆశయాలను కొనసాగిస్తున్న కుటుంబాన్ని అభినందించిన రేవంత్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు 2025 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి 'నాలుగో అద్భుతం'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకలో రామోజీరావు దార్శనికతను, ఆయన సేవలను ప్రముఖులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

..మిగతా 2లో

# పంట కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

**6 లక్షల మెట్రిక్ టన్నులే కొన్న ప్రభుత్వం**
**ఇంకా బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి**
**బకాయిలు ఇవ్వకుండా ఆపుతున్న ప్రభుత్వం**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ వ్యాప్తంగా పంట కొనుగోళ్లలో ప్రభుత్వం ఘోర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 85 లక్షల మెట్రిక్

..మిగతా 2లో



# రేవంత్ రెడ్డి పవర్ ఫుల్

మొదటిపేజీ తరువాయి

స్పందనలోనూ ఒక అంశం స్పష్టమైంది- రేవంత్ స్ట్రాటజీపై పార్టీ టాప్ లీడర్‌షిప్ సంతృప్తిగా ఉందని. క్యాడర్ నడిపించడం, బలమైన నిర్ణయాలు తీసుకోవడం, ప్రత్యర్థులపై పోరాడే తీరు... ఇవన్నీ హైకమాండ్‌ను ఆకట్టుకోవడం రేవంత్‌కు పెద్ద ప్లస్ అయింది. దీంతో తదుపరి కీలక నిర్ణయాల్లో రేవంత్‌కు మరింత స్వేచ్ఛ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**పార్టీలోనూ తిరుగులేని నేత?**

రేవంత్ వైపు పార్టీ మొత్తం ఆకర్షితమవుతున్న దృశ్యం ఇప్పుడు మరింత స్పష్టమవుతోంది. జూబ్లీహిల్స్ విజయంతో ఆయన నాయకత్వంపై ఉన్న సందేహాలు తొలగిపోయాయని కాంగ్రెస్ వర్గాల అంచనా. ఎదురు స్వరాలు కూడా క్రమంగా తగ్గుముఖం పట్టాయి. శాసనసభలోనూ, పార్టీ కార్యక్రమాల్లోనూ రేవంత్ మాటే ఫైనల్ అన్నదానికి ఇటీవలి పరిణామాలు నిదర్శనం.

**ఇక రేవంత్ మరింత దూకుడా?**

ఎన్నికల్లో స్వల్ప పరాజయాలు ఎదురైనా—ఆ తర్వాత ఆయన తీసుకున్న కఠిన నిర్ణయాలు, చురుకైన పర్యటనలు, ప్రత్యర్థులపై దూకుడైన శైలి... ఇవన్నీ ఆయన్ని మరింత యాక్టివ్ మోడ్‌లోకి తీసుకెళ్లాయి. ఇప్పుడు అధిష్ఠానం మద్దతు మరింత బలపడటంతో రాబోయే నెలల్లో రేవంత్ దూకుడు పెరగడం ఖాయం.

అభివృద్ధి పనులు, రాజకీయ వ్యూహాలు, పార్టీ బలోపేతం—మూడింట్లోనూ వేగం పెంచే అవకాశం ఉంది.

**ముందు రాజకీయ సమీకరణలు ఎలా?**

చోటుచోటు జరుగుతున్న స్థానిక ఎన్నికలు, పార్టీ అంతర్గత పునర్ వ్యవస్థీకరణ... ఇవన్నీ రేవంత్ నాయకత్వంలోనే సాగనున్నాయి. హైకమాండ్ నుంచి ఫుల్ సపోర్ట్ లభిస్తే రేవంత్ పార్టీని తన స్టైల్లో నడిపించే అవకాశం ఉంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల వరకు కాంగ్రెస్‌లో 'రేవంత్ యుగం' కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి.



# పంట కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

టన్నుల వడ్లలో ఇప్పటివరకు కేవలం 5-6 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. వాటికి సంబంధించిన బిల్లులు కూడా పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

హరీశ్‌రావు ప్రకారం, దాదాపు ₹1200 కోట్ల మేర ఎంఎస్‌పీ బకాయిలు, ₹200 కోట్ల బోనస్ బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు. గత యాసంగి బోనస్ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు.

ఇక మక్క రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో మక్క పండించినా, కొనుగోళ్లను ప్రభుత్వం ఆలస్యం చేసిందన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో ఎకరానికి 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామంటూ ప్రభుత్వం చెప్పడం సరైంది కాదన్నారు. కొన్ని జిల్లాల్లో ఎకరానికి 11-12 క్వింటాళ్ల పత్తి పండిందని, మిగతా పంటను రైతులు ఏమి చేయాలనేది పెద్ద ప్రశ్నగా మారిందన్నారు.

పత్తి రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మక్క రైతులను రాష్ట్ర ప్రభుత్వం, పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.





# టోక్యో డెఫ్లింపిక్స్ 2025లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్

మొదటిపేజీ తరువాయి

ISSF జూనియర్ వరల్డ్ కప్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్ లో బంగారం పతకాన్ని సాధించాడు. వీటితో పాటు 2024 సెప్టెంబర్ లో వరల్డ్ డెఫ్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ మూడో గోల్డ్ సాధించాడు. జర్మనీలోని హనోవెర్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్‌టీమ్ ఫైనల్లో శ్రీకాంత్-మోహిత్ సంధు 17-5 స్కోరుతో ఇండియాకే చెందిన నటాషా జోషి-మొహమ్మద్ మూర్తజాపై గెలిచింది. నటాషా, మూర్తజాకు సిల్వర్ లభించింది. కాగా, ధనుశ్ ఇప్పటికే 10 మీ. ఎయిర్‌రైఫిల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్ లోనూ స్వర్ణాలు సొంతం చేసుకున్నాడు.

# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో కొత్త ఊపు

మొదటిపేజీ తరువాయి

నగర ఓటర్లు కాంగ్రెస్‌ను పెద్దగా పట్టించుకోకపోవడం... బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగడం... ఈ నేపథ్యాల్లో ఈ విజయం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వంపై నగరంలోని మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి వర్గాలకు సాఫ్ట్ కార్నర్ విస్తరించడం ప్రారంభమైందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**అభ్యర్థి ఎంపిక**

ఈ ఉప ఎన్నికలో అభ్యర్థి ఎంపికను కాంగ్రెస్ చాలా వ్యూహాత్మకంగా చేపట్టింది. స్థానికంగా ప్రజల్లో మంచి ఇమేజ్ ఉన్న అభ్యర్థిని ముందుకు తేవడం, విభాగాల వారీగా డోర్-టు-డోర్ ప్రచారం, బూత్‌ల వారీగా బాధ్యతల పంపిణీ వంటి అంశాలు ఫలితాల్లో ప్రతిఫలించాయి.

అంతేకాక, కాంగ్రెస్ శ్రేణుల్లో గతేడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏర్పడిన ఆత్మవిశ్వాసం ఈ ఉప ఎన్నికలో పూర్తి స్థాయిలో ప్రతిఫలించింది.

**బీఆర్ఎస్ సంక్షోభం, కాంగ్రెసుకు అవకాశం**

బీఆర్ఎస్ లో ఇటీవల నెలకొన్న అసంతృప్తి, ఎన్నికల అనంతరం పార్టీ పడిన మానసిక ఒత్తిడి, నాయకత్వంపై పెరుగుతున్న ప్రశ్నలు- ఇవి అన్నీ కలిసి కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి.

ఒకప్పుడు GHMC ప్రాంతంలో అజేయంగా భావించిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతి ఉప ఎన్నికను ప్రతిష్ఠగా తీసుకునే పరిస్థితికి చేరింది. జూబ్లీహిల్స్ ఓటరు ఈసారి ట్రెండ్ మార్చడం పార్టీ భవిష్యత్తుపై ముద్ర వేయగల పరిణామమని విశ్లేషకుల అభిప్రాయం.

**రాష్ట్ర నేతృత్వానికి బూస్ట్**

ఈ గెలుపు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరొక రాజకీయ అంచనాను అందించింది. "హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు అవకాశాలు లేవు" అనుకున్న వాదన ఇప్పుడు బలహీనపడుతోంది.

కొత్త పెట్టుబడులు, పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు, నగరాభివృద్ధిపై ప్రభుత్వ ఫోకస్ - ఇవన్నీ జూబ్లీహిల్స్ ఫలితంతో మరింత విశ్వసనీయమయ్యాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

**ఎన్నికల దిశగా ముందడుగు**

జూబ్లీహిల్స్ గెలుపు రాబోయే GHMC ఎన్నికలకు ట్రైలర్ లాంటిదిగా పరిగణిస్తున్నారు. నగరంలో కాంగ్రెస్ ఇప్పటివరకు బలహీన స్థితిలో ఉండటం... ఇప్పుడు ఒక్కో డివిజన్‌లో బలమైన పోటీకి సిద్ధమవుతుందనేది నేతల అభిప్రాయం. ముఖ్యంగా యువతలో, ఐటీ ఉద్యోగుల్లో, మధ్యతరగతి వర్గాల్లో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పార్టీ అంతర్గత అంచనా.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం చిన్నదైనా ప్రభావం పెద్దది. ఎందుకంటే ఇది నగర రాజకీయాల్లో శక్తి సమీకరణాల మార్పు ప్రారంభ దశగా పరిగణించవచ్చు. కాంగ్రెస్‌కు ఇది కేవలం ఓ గెలుపు మాత్రమే కాదు... 'మళ్లీ పట్టణ ఓటర్ని ఆకట్టుకునే శక్తి ఉంది' అనే మనస్తత్వాన్ని పెంచిన మైలురాయి.



# తొలి టెస్టులో ఘోర పరాజయం...

- **డబ్ల్యూటీసీ పట్టికలో టీమిండియా డౌన్**
- **ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం**
- **30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి**
- **15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపు**
- **డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకిన దక్షిణాఫ్రికా**
- **నాలుగో స్థానానికి పడిపోయిన భారత్**
- **కెప్టెన్ బవుమా, స్పిన్నర్ హార్మర్ సఫారీ విజయంలో కీలకం**

కోల్‌కతా, ప్రజాస్వరం :

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (WTC) 202527 సైకిల్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్‌పై 30 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన సఫారీ జట్టు, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ఖాతాలో 24 పాయింట్లు చేరగా, వారి పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ (PCT) 66.67కి పెరిగింది. మరోవైపు ఈ ఓటమితో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత పీసీటీ 54.17గా ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, శ్రీలంక మూడో స్థానానికి పరిమితమైంది.

స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై జరిగిన ఈ ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 10 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అంతేకాకుండా, భారత గడ్డపై 2010 తర్వాత సఫారీలకు ఇదే తొలి టెస్టు విజయం కావడం గమనార్హం.

124 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్, సఫారీ స్పిన్నర్ల ధాటికి 93 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) మరోసారి తన మాయాజాలంతో భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగా, కేశవ్ మహారాజ్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టాడు. లెఫ్టార్మ్ సీమర్ మార్కో యన్సెన్ ఓపెనర్లను పెవిలియన్ చేర్చడంతో భారత్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. మెడ గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌కు దూరమవడం కూడా జట్టుపై ప్రభావం చూపింది.

వాషింగ్టన్ సుందర్ (31), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినప్పటికీ, కీలక సమయంలో సుందర్‌ను మార్‌క్రమ్, అక్షర్‌ను కేశవ్ మహారాజ్ ఔట్ చేయడంతో భారత ఓటమి ఖాయమైంది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.

అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అద్భుత పోరాట పటిమ కనబరిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయి అజేయంగా 55 పరుగులు చేశాడు. 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు కీలకమైన 44 పరుగులు జోడించి, జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఈ భాగస్వామ్యమే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ 4 వికెట్లు తీసిన సైమన్ హార్మర్, మొత్తంగా 8 వికెట్లతో దక్షిణాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ ఏడాది ఆరంభంలో లార్డ్స్‌లో ఆస్ట్రేలియాను ఓడించి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన దక్షిణాఫ్రికా, ఇప్పుడు భారత గడ్డపై అవే ఫామ్‌ను కొనసాగించడం వారి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు శనివారం నుంచి గువహటిలోని ఏసీఏ స్టేడియంలో ప్రారంభం కానుంది.



# ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు. చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు.

ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు.




# నా సోదరిని అవమానిస్తే ఊరుకోను

మొదటిపేజీ తరువాయి

దానం చేసిన విషయాన్ని అడ్డం పెట్టుకుని, పార్టీ టికెట్ కోసమే అలా చేశానని ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తేజస్వి యాదవ్ సన్నిహితుల ఆదేశాలతోనే ఇదంతా జరిగిందని ఆమె ఆరోపణలు చేశారు. ఈ ఘటనల తర్వాత రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు.

సోదరి ఉదంతంపై తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. "నాకు జరిగిన అవమానాన్ని నేను భరించాను. కానీ నా సోదరికి జరిగిన అవమానాన్ని సహించలేను. మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న ద్రోహులను బీహార్ ప్రజలు క్షమించరు" అని హెచ్చరించారు. ఈ క్రమంలో తన తండ్రి లాలూ యాదవ్‌కు భావోద్వేగ పిలుపునిచ్చారు. "నాన్నా, ఒక్క సంకేతం ఇవ్వండి చాలు. ఈ ద్రోహులను ప్రజలే ఖననం చేస్తారు. ఇది పార్టీల పోరాటం కాదు, కుటుంబ గౌరవం, ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం పోరాటం" అని పేర్కొన్నారు.

ఈ కుటుంబ వివాదంపై ఇతర పార్టీలు స్పందించాయి. జేడీయూ దీన్ని "యాదవ్ ఇంట్లో మహాభారతం"గా అభివర్ణించగా, ఆర్జేడీ మాత్రం ఇది కుటుంబ అంతర్గత విషయమని పేర్కొంది. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత యాదవ్ కుటుంబంలో మొదలైన ఈ అంతర్గత కలహాలు పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# రేవంత్ వర్సెస్ మెస్సీ టీం

- హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్
- తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా మార్పు
- ప్రపంచానికి గ్రామీణ స్థాయి స్కిల్స్
- పీసీసీ చీఫ్‌మహేశ్‌కుమార్ గౌడ్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

హైదరాబాద్‌లో త్వరలో కీలకమైన ఫుట్‌బాల్ మ్యాచ్ జరగబోతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజ ఆటగాడు లియోనల్ మెస్సీ టీంల మధ్య ప్రత్యేక మ్యాచ్ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కరాటే ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్‌షిప్2025 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఎక్కడ నిర్వహించినా ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. దీంతో పాటు, రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీలో ఆటల రూపు రేఖలు మార్చబోతున్నామన్నారు. గ్రామీణ స్థాయిలోనే క్రీడాకారుల స్కిల్స్‌ను గుర్తించి, వారిని ప్రపంచానికి పరిచయం చేస్తామని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం తమ లక్ష్యం అని ఆయన తెలిపారు.



# బీసీ రిజర్వేషన్లకై రన్ ఫర్ సోషల్ జస్టిస్

- మండల అధ్యక్షులు సాయిని యాదగిరి

**వలిగొండ,నవంబర్ 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పొద్దున మార్నింగ్ వాకర్స్ తో వలిగొండ న్యూ బస్టాండ్ నుండి హైస్కూల్ వరకు మార్నింగ్ వాక్కు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం టౌన్ అధ్యక్షులు నానచర్ల రమేష్,బీసీ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పబ్బు సురేందర్, కాసుల వెంకటేశం,పబ్బు వెంకటరమణ,బత్తిని బిక్షపతి, పబ్బు శివ, మారగోని బాలయ్య, కౌడి కృష్ణ మార్నింగ్ వాకర్స్ లో పాల్గొన్నారు.



# లీగల్ సర్వీసెస్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

- లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు

**వలిగొండ,నవంబర్ 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ప్రజలందరూ లీగల్ సర్వీసెస్ సేవలు వినియోగించుకావాలని అన్నారు. మండలంలోని నాగారం గ్రామ పంచాయితీ అవరణలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం,మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్,కానుగంటి శ్రీశైలం లు కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం నందు ప్రజలకి సివిల్,క్రిమినల్, విద్య వైద్య,బాల బాలికలు, వృద్ధులు,భూతగాదాలు,బాలికల చట్టాలు,బాల్య వివాహాలు,బాల కార్మికుల వ్యవస్థ,మహిళల రక్షణ, సంరక్షణ,మానవ హక్కుల లింగ వివక్ష వంటి ఉండకుండా అన్నింటిపై అవగాహన కలిగి ఉండాలని ,ఎలాంటి సమస్యలు ఉన్న లీగల్ సర్వీసెస్ సేవలు వినియోగించుకావాలని తెలియజేశారు.



# ఐబొమ్మ, బప్పం టీవీ క్లోజ్

- దమ్ముంటే పట్టుకోండని సవాల్ విసిరిన రవి
- ఛాలెంజ్‌గా తీసుకున్న సైబర్ క్రైం పోలీసులు
- అరెస్ట్ చేసి వెబ్‌సైట్ లాగిన్స్ వివరాలు రాబట్టి..
- ఐబొమ్మ వైబ్‌సైట్లను క్లోజ్ చేసిన అధికారులు
- నేడు కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**


ఐ బొమ్మ (బప్పం) వెబ్‌సైట్‌కు తెరపడింది. దీని నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు అతని నుంచి వెబ్ లాగిన్స్‌తో పాటు సర్వర్ వివరాలు తెలుసుకుని వెబ్‌సైట్‌ను మూసివేశారు. దాంతో ఈ వెబ్‌సైట్ ప్రస్తుతం ఓపెన్ కావడం లేదు. కాగా, రవిని వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలంటూ నేడు సైబర్ సెల్ అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

**సవాల్ చేసి కటకటాల్లోకి...**

దమ్ముంటే నన్ను పట్టుకోండి చూద్దామంటూ రవి పోలీసులకు సవాల్ విసురుతూ కొంతకాలం క్రితం ఓ వీడియోను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. నా వెబ్‌సైట్ జోలికి వస్తే అందరి బతుకులు బయట పెడతానంటూ రవి బెదిరింపులు కూడా చేశాడు. కోట్లాది మంది డేటా తన వద్ద ఉన్నదని.. నన్ను టార్గెట్ చేస్తే ఏం చేయాలో తెలుసంటూ హెచ్చరికలు చేశాడు. దీనిని సైబర్ క్రైం పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకున్నారు. పైరసీ కేసులో గతంలో అరెస్ట్ చేసిన నిందితుల నుంచి రవికి సంబంధించిన కీలక వివరాలు తెలుసుకున్నారు. వీటి ఆధారంగా అతనిపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఫ్రాన్స్ నుంచి వచ్చి కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా అపార్ట్‌మెంట్‌లోని తన ఫ్లాట్‌లో ఉన్న రవిని అరెస్ట్ చేశారు.

**వెబ్‌సైట్ క్లోజ్...**

దాడి సమయంలో రవి ఫ్లాట్ నుంచి కంప్యూటర్లు, హార్డ్ డిస్కులు, కొన్ని సినిమాలకు సంబంధించిన హెచ్‌డీ ప్రింట్లను సైబర్ క్రైం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రవి నుంచి వెబ్ లాగిన్స్, సర్వర్






వివరాలు తీసుకున్నారు. వీటి ద్వారా ఐ బొమ్మ వెబ్‌సైట్‌ను క్లోజ్ చేసేశారు. ఇక, శనివారం రాత్రి రవిని నాంపల్లి కోర్టు మెజిస్ట్రేట్ నివాసంలో హాజరు పరిచారు. 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో చెంచల్‌గూడ జైలుకు తరలించారు. పైరసీ రాకెట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవాల్సి ఉన్న నేపథ్యంలో రవిని వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ నేడు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

**అభినందించిన ఆనంద్...**

ఐ బొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులను ప్రస్తుతం హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్న హైదరాబాద్ మాజీ కమిషనర్ సీవీ ఆనంద్ అభినందించారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు సవాల్ విసిరిన రవికి సరైన సమాధానం ఇచ్చారంటూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ , సైబర్ క్రైం డీసీపీ దార కవితలను ప్రశంసించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

# కాటన్ కొనుగోలు నిలిపివేత

**వలిగొండ,నవంబర్ 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రైతులకు తెలియజేయునది తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు 17 వ తేదీ నుండి బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో 17 వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని,అదే విధంగా పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాలలో/ జిన్నింగ్ మిల్లులలో అమ్మకానికి తీసుకురావద్దని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వలిగొండ వ్యవసాయ అధికారి అంజలీదేవి ప్రకటనలో తెలపడం జరిగింది.



# సందడిగా కాపు 26వ వనభోజోత్సవం

**కాప్రా,నవంబర్ 16(ప్రజాస్వరం):**

కీసరలో కాపు సమాజం ఆధ్వర్యంలో 26వ కార్తీక వనభోజోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో కాపు వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త బొండాడ రాఘవేంద్రరావు,రాచకొండ అదనపు డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరై యువత కృషి,నైతికతతో ముందుకు సాగాలన్నారు.కమిటీ సభ్యులు అతిథులను సన్మానించారు.భోజన ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమ విజయానికి సహకరించిన వారికి కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శంకర్ బాబు,దేవరకొండ శ్రీనివాసరావు,డా:రెడ్డి శ్రీనివాసరావు,కొత్తపల్లి రాంబాబు, అధ్యక్షులు జీవీఎం రావు,ప్రధాన కార్యదర్శి వి.ఎన్.బి. సత్యనారాయణ,కోశాధికారి ఉంగరాల నాయుడు,వైస్ ప్రెసిడెంట్లు దాసరి ప్రసాద్, నానాజీ, బాలకృష్ణ,సింగం రాజు,సత్యనారాయణ,కె.వి. బాబు,ఏ.వి. బాబు,కె.వి.బి. రామ్మోహన్ రావు,అమరేందర్ రావు,బండి సాయికుమార్ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.




# అండర్ పాస్ వే వద్ద గోతులు పూడ్చివేత

**గోపాలపట్నం,నవంబర్ 16(ప్రజాస్వరం):**

జివిఎంసి 89 వ వార్డు అండర్ పాస్ వె పూర్తిగా గోతుల మయం కావడంతో వాహనచోదకులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వార్డు టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆర్థిక సహాయంతో,క్లస్టర్ ఇన్చార్జి దాడి సురేష్,కూటమి నాయకులు, ఊరి ప్రజల సమన్వయం తొ గోతులను పూడ్చి కొత్తపాలెం పరిసర ప్రాంతాల ప్రజల ఇబ్బందులను తొలగించడంతొ పలువురు ఈ ప్రాంతవాసులు అభినందించారు.



# తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థ అధ్యక్షురాలు కవిత పర్యటన

**ఖమ్మం,నవంబర్ 16 (ప్రజాస్వరం):**

ఈనెల 18 తారీకు ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా ఖమ్మంలో వివిధ సమస్యలపై పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి జిల్లా విద్యావంతులను మరియు మేధావులు తో కలిసి జిల్లా విషయాలు తెలుసుకొనుట కొరకు ఖమ్మం వస్తున్నారు . ఈ మేరకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లోకి రాజు మరియు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కవిత అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకునే వరకు తెలంగాణ ఆడబిడ్డగా ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా పాలకుర్తి కృష్ణ గుర్తు చేశారు . తెలంగాణ ఆదివాసి ఎరుకుల కులస్తులకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాల్లో మీకు తోడుగా ఉంటానని మాట ఇస్తూ వారి నాయకత్వంలో పనిచేయుటకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు తెలంగాణ ఆదివాసి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడుపాలకుర్తి కృష్ణ నీ ఇటీవల హైదరాబాద్ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో నియమిస్తున్నట్టు కవిత లోకిని రాజు పాలకుర్తి కృష్ణ అనే నియమిస్తున్నట్టు ప్రకటించారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలికి పాలకుర్తి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు .



# హలో కామ్రేడ్ చలో ఖమ్మం

- కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి

**వలిగొండ,నవంబర్ 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం ఎల్లంకి మహేష్ అధ్యక్షన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు భారత్ గడ్డ పై సిపిఐ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ (100)వంద సంవత్సరంములు నిండి (101) నూట ఒక్కటివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భము డిసెంబర్ 26న ఖమ్మం నడిబొడ్డున జరుగు శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు మన పార్టీ సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.1925 డిసెంబర్ న అభర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు జరిపింది.తదనంతరము భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి, నిజాంను గద్దె దించటానికి జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500మంది అమరులైన అదరక బెదరక పోరాటం చేసి నిజం నవాబును ప్రారదోలి 10 లక్షల భూమిని పంచి, 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది "గరీబ్ హటావో " అని చెప్పి బ్యాంకులను చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐది,ఈనెల 21న నల్గొండకు వచ్చి బస్సు జాతాను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి,సహాయ కార్యదర్శి ఎలంక మహేష్, సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య,పోలేపాక యాదయ్య, వలిగొండ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్,సుద్దాల సాయి కుమార్, మేడి దేవేందర్,మారోజు నరసింహ, చారి కోయగూరి రాములయ్య, సలిగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.














# పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ హోరాహోరి పోరు

**మెదక్, నవంబర్ 16 (ప్రజా స్వరం) :**

మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హోరాహోరీగా ఆదివారం సాగింది. ఇందుకు మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదిక అయింది. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు జట్టు, మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్‌గౌడ్ జట్టు హోరాహోరీగా తలపడగా పోలీస్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై ఇరు జట్లకు ట్రోఫీ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ మైదానం కోసం తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ఉద్యోగరీత్యా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రశాంతమైన వాతావరణం లో ఈ మ్యాచ్ ఆడడం సంతోషదాయకమన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిరంతరం మెదక్ నియోజకవర్గం అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస రావు క్రీడా స్ఫూర్తితో జర్నలిస్టులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రెండు నెలలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన క్రికెట్ మైదానం పూర్తవుతుందన్నారు. ఇందుకు పిచ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ మైదానం లో పోలీసులే కాకుండా క్రీడా నైపుణ్యం ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, జార్జ్, వెంకట రాజా గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి సంగమేశ్వర్, జర్నలిస్ట్ లు నాగరాజు, గోపాల్, శ్రీహరి, సురేందర్ రెడ్డి, ప్రకాష్, రియాజ్, చంద్రశేఖర్, శ్యామ్ మనోహర్, రెహమత్ అలీ, శరత్, శివ శంకర్, శేఖర్, ఫణి, సుభాష్, జనార్ధన్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.




# దౌల్తాబాద్‌లో రోడ్డు లైటింగ్ కోసమే ప్రజల పోరాటం

- **ఎన్నేళ్ల నిరీక్షణకు ఇప్పటికైనా ముగింపు రావాలంటూ గ్రామస్తుల డిమాండ్**

**దౌల్తాబాద్, నవంబర్ 16 (ప్రజా స్వరం) :**

దౌల్తాబాద్‌లో రాత్రివేళ వెలుతురు సమస్య మరింత తీవ్రమవుతోంది. గ్రామాభివృద్ధి కోసం ఎన్నేళ్లుగా ప్రజలు కోరుకుంటున్న రోడ్డు లైటింగ్ ఏర్పాటు ఇంకా అమలు కాకపోవడంతో గ్రామస్థుల్లో అసంతృప్తి, ఆందోళన పెరుగుతోంది. గ్రామంలో చీకటితో ప్రమాదాలు, అసౌకర్యాలు పెరగడంతో ఇది ఇప్పుడు అత్యవసర ప్రజా సమస్యగా మారింది.గతంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాన్ని సందర్శించినప్పుడల్లా “తప్పకుండా లైట్లు ఏర్పాటు చేస్తాం” అని హామీ ఇచ్చినా, పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామస్థుల వేదన...**

“మండల కేంద్రం అయిన దౌల్తాబాద్‌లోనే ఇలా ఉంటే, చిన్న గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో?” అని ప్రశ్నిస్తున్నారు. వర్షం పడే రోజుల్లో రోడ్లపై చీకటి కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు.

**మహిళల సమస్యలు మరింత తీవ్రమై**

స్థానిక మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తూ, “సాయంత్రం 7 తర్వాత బయటికి రావడమే భయంగా మారింది. పిల్లలు ట్యూషన్ నుండి వచ్చే సమయం భయం వేస్తోంది. వీలైనంత త్వరగా లైట్లు పెడితే మా ఇబ్బందులు తగ్గుతాయి” అని అన్నారు.

**యువత అభిప్రాయం..**

“గ్రామంలో సీసీ కెమెరాలు, అభివృద్ధి పనులు జరుగుతున్నా... కానీ లైట్లు లేకపోతే వాటి ప్రయోజనం సగానికి తగ్గిపోతుంది. చీకటి కారణంగా అనుమానాస్పద వ్యక్తుల సంచారం కూడా పెరిగే ప్రమాదం ఉంది. భద్రత కోసం అయినా వెంటనే లైటింగ్ అవసరం” అని యువత అన్నారు.

**గ్రామ పెద్దలు, రైతుల డిమాండ్**

“దౌల్తాబాద్ ప్రధాన రహదారుల వెంట ఆధునిక ఎల్ఇడి లైటింగ్ ఏర్పాటు చేస్తే గ్రామం పూర్తిగా మారిపోతుంది. ఇది ప్రాథమిక అవసరం. ప్రభుత్వం, స్థానిక సంస్థలు వెంటనే స్పందించాలి” అని కోరుతున్నారు. లైటింగ్ అత్యవసరంగా అవసరమైన ప్రాంతాల జాబితా దౌల్తాబాద్ - గజ్వేల్ రహదారి దౌల్తాబాద్ - రామాయంపేట మెయిన్ రోడ్ బస్టాండ్ పరిసరాలు మండల పరిషత్ కార్యాలయ పరిసరాలు పాఠశాలలు, అంగన్‌వాడీ మార్గాలు మార్కెట్ వైపు వెళ్లే ప్రధాన రహదారులు గ్రామస్థుల ఒకే ఆశయం “ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు లైటింగ్ ఏర్పాటును పూర్తి చేసి దౌల్తాబాద్‌ను వెలుగులోకి తెచ్చాలి.” అన్నారు.



# యథేచ్ఛగా ఇసుక వ్యాపారం

**నార్సింగి, (ప్రజా స్వరం) :**

ఇసుక వ్యాపారులు గత కొద్ది రోజులుగా ట్రాక్టర్ సహాయంతో యథేచ్ఛగా ఇసుకను మండలంలోని వాగుల నుంచి తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. కొందరు ఇసుక వ్యాపారులు అదును చూసి రాత్రి పది గంటల నుండి తెల్లవారుజామున అయిదు గంటల వరకు అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం, అక్రమార్కులకు అడ్డు అదుపూ లేకుండా పోయింది. అధికారుల అండదండలతోనే ఇదంతా జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నెల 14 న స్థానికులు 100 నెంబరు కు ఫోన్ చేసి ఇసుక అక్రమ రవాణా పై సమాచారం ఇవ్వగా తహశీల్దార్, పోలీస్ సిబ్బంది ఇసుక డంపు ఉన్న ప్రదేశంలో సందర్శించి అక్రమంగా నిలువ చేసిన దాదాపు 15 ట్రాక్టర్ల ఇసుక ను పంచనామ జరిపి సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుక ను ఈ నెల 17 సోమవారం వేలం వేస్తున్నట్లు ప్రకటించారు. ఇక్కడ విస్మయం కలిగించే విషయం ఏమిటంటే అధికారులు స్వాధీన పరుచుకున్న ఇసుక డంప్ కు వెళ్ళే దారి లోనే మరొక అక్రమ ఇసుక డంప్ దర్శన మివ్వడం, దానిని అధికారులు పట్టించుకోక పోవడం, చూసి చూడనట్లు వ్యవహరించడం, ఫిర్యాదు చేసిన డంప్ సీజ్ చేసి, దారిలో ఉన్న డంప్ పై చర్యలు తీసుకోకుండా ఉండడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సీజ్ చేసిన ఇసుక వేలం జరగక ముందే, అదే దారిలో శంఖాపూర్ శివారు లోని అక్కిరేణి కుంటలో మరో ఇసుక డంప్ ఉంది. రోజు రాత్రి అయితే చాలు వ్యాపారులు అక్రమ ఇసుకను తెల్లార్లూ దర్జాగా తరలిస్తున్నారు. స్థానికులు పలుమార్లు ఇసుక అక్రమ తరలింపు పై ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమని స్థానికులను బెదిరిస్తున్నారు. రాత్రి పూట పెద్దగా శబ్దాలు చేస్తూ, వేగంగా, ఇష్టం వచ్చినట్టు వీధుల గుండా ట్రాక్టర్లు తిరుగుతూ స్థానికులకు ఇబ్బందులకు గురి చేస్తుండడం పై పలువురు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పగలంతా పనిచేసే అలిసిపోయి నిద్ర పోదాం అనుకుంటే ట్రాక్టర్ల శబ్దాలతో నిద్ర లేకుండా పోతుందని స్థానికులు చిర్రెత్తుతున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారుల కళ్ళముందే ఇసుక డంప్ చేసినా, అక్కడి నుంచి విక్రయించడానికి తరలి పోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎందుకు ఇలా జరుగుతుందని పరిసర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తరలింపును అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే, అధికారుల అండ దండల తోనే ఇసుక రవాణా చేస్తున్నామని అక్రమార్కులు బహిరంగంగానే ఒప్పుకోవడం పట్ల ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా నిద్రావస్థలో నుంచి మేలుకుని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని, భూగర్భ జలాలు అడుగంట కుండా



చూడాలని, తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించేలా సంభందిత శాఖ అధికారులకు జిల్లా స్థాయి అధికారులు ఆదేశించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆరోగ్య సేవలు పటిష్ట పర్యవేక్షణ





- **కలెక్టరేట్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు**
- **మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**

**చిన్న శంకరంపేట, (ప్రజాస్వరం) :**

జిల్లావ్యాప్తంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే దిశగా వైద్యాధికారులు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. చిన్న శంకరపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజర పుస్తకాలు, మందులు, స్టాక్ బోర్డులను నిషితంగా పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, వైద్యాధికారులు సమయపాలన కచ్చితంగా పాటిస్తూ విధులకు హాజరవుతున్నారని తద్వారా రోగులకు వైద్య సేవలు అందించగలుగుతున్నామన్నారు. జిల్లాలో ఆస్పత్రులు సిబ్బంది మెరుగయ్యాయని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని ఆసుపత్రులు, వైద్య ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా వైద్య వృత్తి పేరిట నకిలీలు ఉంటే తట్టరీత్యా శిక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మంత్రిని వాకిటి శ్రీహరిని కలిసిన అనిల్ రెడ్డి

**గజ్వేల్, (ప్రజాస్వరం) :**


తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ,పాడిపరిశ్రమాబివృద్ధి,మత్స,క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకిటి శ్రీహరి చాలా ఆప్యాయంగా మాట్లాడి ,శాలువతో సత్కరించి యువజన కాంగ్రెస్ సేవలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం అని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని మంత్రి సూచించారు.అని రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహబూబ్,ప్రభుదాస్,నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**దౌల్తాబాద్, నవంబర్ 16( ప్రజాస్వరం) :**

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని శ్రీ హనుమాన్ శివ పంచాయతన దేవాలయం ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు నేడు భక్తి ప్రపూర్ణంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు కలిసి అన్ని ఏర్పాట్లను శ్రద్ధగా పూర్తి చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హనుమాన్ చలీసా పారాయణం నిర్వహించనున్నారు. భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణం విద్యుత్ దీపాల వెలుగులతో, రంగు రంగుల పుష్పాలతో మరింత ఆహ్లాదకరంగా అలంకరించబడింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ప్రధాన అర్చకుల ఆశీస్సులతో దేవాలయంలో ప్రతిష్ఠ జరిగి సంవత్సరం పూర్తవడం పట్ల భక్తులందరూ ఎంతో ఆనందంగా ఉన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని కార్యక్రమాలను భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తున్నాం. దౌల్తాబాద్ మరియు పరిసర ప్రాంతాల భక్తులందరూ పాల్గొని హనుమంతుడి దివ్య దర్శనం పొందాలని కోరుతున్నాము" అన్నారు. గ్రామస్థులు కూడా ఈ వార్షికోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. నేడు ఉదయం ప్రత్యేక పూజలతో మహోత్సవాలు ప్రారంభం కావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

**రామయంపేట, ( ప్రజాస్వరం ) :**

మెదక్ జిల్లా రామయంపేట్ మండలం కాట్రియాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మైలారం బుజ్జమ్మ బిక్షపతి స్వామి కుమారుడు వివాహానికి వచ్చి ఆదివారం రామయంపేట పట్టణంలో వినాయక ఫంక్షన్ హాల్ గార్డెన్లో ఘనంగా జరిగింది ఈ వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి వీరితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, శ్యామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్, రాజేందర్ గుప్తా, బానప్ప గారి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ సుభాష్ నాయక్, బాబు, నాగరాజు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# క్రీడలను ప్రోత్సహిస్తాం

- **తాండూర్‌లో జాతీయ క్రీడలకు కృషి చేస్తాం**
- **మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**

**వికారాబాద్, నవంబర్ 16(ప్రజా స్వరం):**

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తామని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు, తాండూర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, ముఖ్యంగా తాండూర్ లో జాతీయ క్రీడలు నిర్వహించేందుకు కృషి చేస్తామని శాసనమండలిలో ప్రభుత్వ ఛీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తాండూర్ పట్టణంలో తాండూర్ బిగ్ బాష్ లీగ్ సీజన్ 12 ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్లో తాండూర్ తో పాటు హైదరాబాద్ జట్లు ఫైనల్ కు చేరుకున్న సందర్భంగా గెలుపు ఓటమిలు క్రీడల్లో సహజమని గెలిచినవారు మరిన్ని విజయాల కోసం తపించాలని, ఓడినవారు విజయాల కోసం పట్టుదలతో శ్రమించాలన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా రూపాయలు 50,000 రెండో బహుమతిగా రూపాయలు 30,000 అందిస్తున్నామని పేర్కొంటూ ఇలాంటి పోటీలను నిర్వహించడంలో తమ పాత్ర ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడరాదని, విద్యావంతులుగా క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. పట్నం రాజేందర్ రెడ్డి స్మారకార్థం గతంలో వాలీబాల్, క్రికెట్ పోటీలను జాతీయస్థాయి క్రీడాకారులతో నిర్వహించామని అలాగే ముందు ముందు జాతీయ క్రీడలో నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తామని వెల్లడించారు. క్రీడా స్పూర్తితో ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిష్టించాలని ఆకాంక్షించారు. టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్, సీనియర్ నాయకుడు అబ్దుల్ రవూఫ్, బిర్కిట్ రఘు, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు ఆయుఫ్ ఖాన్ హాలో, ఇంతెహాజ్, ఆదం ఖాన్, అబ్దుల్ కవి, అంజద్ అప్తర, మనీష్, విజయ భాస్కర్, అజరుద్దీన్ మారూఫ్, తదితరులు ఆయనతో ఉన్నారు.



# 'దేవర్షి' నూతన విత్తనాల ప్రదర్శన

**దౌల్తాబాద్ నవంబర్ 16 (ప్రజా స్వరం) :**

మెదక్ జిల్లా లోనిచేగుంట మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో శ్రీ వెంకటస్వామి అగ్రి జెనిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అభివృద్ధి చేసిన 'దేవర్షి' కొత్త రకం విత్తనాల ప్రదర్శన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతలను రైతులకు చేరవేయడం, అధిక దిగుబడి కలిగిన విత్తన రకాలను పరిచయం చేయడం లక్ష్యంగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధి హరిబాబు మాట్లాడుతూ, 'దేవర్షి' విత్తన రకం ప్రత్యేక లక్షణాల గురించి రైతులకు వివరించారు. తక్కువ నీటితోనూ మెరుగైన దిగుబడి ఇవ్వగల సామర్థ్యం, సాధారణంగా వచ్చే పురుగుమందులు మరియు వ్యాధులకు బలమైన నిరోధకత ఉండటం, పంట పెరుగుదల వేగంగా ఉండటం వంటి అనేక ప్రయోజనాలు ఈ రకంలో ఉన్నాయని తెలిపారు. రైతులు భూములపై ప్రత్యక్షంగా చూసేందుకు



ఏర్పాటు చేసిన డెమో ప్లాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పంట పొలంలో పంట పెరుగుదల స్థితిని పరిశీలించిన రైతులు పెద్ద ఎత్తున ప్రశంసలు కురిపించారు. పంట ఆకృతి, దోసల పరిమాణం, పొదల ఆరోగ్యం చూసి రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ రకం విత్తనాలు తమ ప్రాంతానికి అనుకూలమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం సాగులో ఉపయోగిస్తున్న కొన్ని రకాల కంటే 'దేవర్షి' విత్తనం మెరుగైన ఫలితాలు ఇస్తుందనడంలో సందేహం లేదని పలువురు రైతులు పేర్కొన్నారు. కార్యక్రమానికి స్థానిక డీలర్ శ్రీ లక్ష్మీ రైతు సేవ కేంద్రం యజమాని లాల్ యాదవ్ హాజరై, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, శాస్త్రీయ విత్తన రకాల వినియోగం రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలతో పాటు సరైన వ్యవసాయ మార్గదర్శకాలు అందిస్తే రైతులు మరింత అభివృద్ధి సాధించగలరని ఆయన అన్నారు. రైతులు 'దేవర్షి' రకం పంట పెరుగుదల చూసి రాబోయే వానాకాలం, యాసాంగి సీజన్‌లలో ఈ రకాన్ని విస్తృతంగా సాగు చేయాలన్న ఆసక్తిని వ్యక్తం చేశారు. కంపెనీ ప్రతినిధులు కూడా రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, విత్తనాల సరఫరా, సాంకేతిక సహాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామ రైతులకు కొత్త అవకాశాలపై అవగాహన కల్పించడంలో, అధిక దిగుబడి పంటల వైపు అడుగులు వేయడంలో ఎంతో ఉపయుక్తంగా నిలిచింది.

# అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న మెదక్

- **మెదక్ అభివృద్ధి కోసం రూ 48.70 కోట్లు విడుదల**
- **ఎమ్మెల్యే కృషితో మెదక్ కు మరిన్ని నిధులు రాబోతున్నాయి**
- **మెదక్ ను సుందరనందనవనంగా తీర్చిదిద్దుతాం**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్**

**మెదక్, నవంబర్ 16 (ప్రజా స్వరం) :**

మెదక్ యువ ఎమ్మెల్యే నాయకత్వంలో మెదక్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మెదక్ మున్సిపల్ అభివృద్ధి కి 48.70 కోట్లు విడుదలయ్యాయన్నారు. టియుఎఫ్ఐడిసి ద్వారా రూ 34 కోట్లు, యూఐడిఎఫ్ ద్వారా 14.70 కోట్లు వచ్చాయని, వాటి ద్వారా మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల కాలేదన్నారు. పట్టణంలో ని ఆయా కాలనీల్లో ప్రధాన రోడ్లను పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్ లోని కేబుల్ బ్రిడ్జి తరహా లో మెదక్ లో ఉన్న బ్రిడ్జిలను సుందరికరిస్తామన్నారు. డబుల్ బెడ్ రూం కాలనీ, జర్నలిస్టు కాలనీల్లో మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఏడుపాయల, మెదక్ చర్చి అభివృద్ధి కి 70 కోట్లు ఇచ్చామన్నారు. మెడికల్, నర్సింగ్ కాలేజీలను, ఆర్టియే కార్యాలయాలను త్వరలోనే నిర్మిస్తామని



తెలిపారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అహర్నిశలు శ్రమిస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చేందుకు ఎమ్మెల్యే రెడీగా ఉన్నారన్నారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం గౌడ్, లల్లూ, లక్ష్మీనారాయణ గౌడ్, హమీద్, ప్రవీణ్ గౌడ్, కోర్వి రాములు, హంజాద్ పాల్గొన్నారు.

## అలాంటి పాత్రలు హీరోయిన్లు ఎందుకు చేయకూడదు..

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ కామాక్షి భాస్కర్ల 'మా ఊరి పొలిమేర' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి ఊహించని క్రేజ్‌ను రాబట్టుకుంది. ఆ తర్వాత ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, రౌడీ బాయ్స్, వీరూపాక్ష వంటి హిట్ చిత్రాల్లో నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుని వరుస అవకాశాలు దక్కించుకుంటుంది. ప్రస్తుతం కామాక్షి '12ఏ రైల్వే కాలనీ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను నాని కాసరగడ్డ తెరకెక్కించగా.. అల్లరి నరేష్ హీరోగా నటించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నవంబర్ 21న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్‌లో పాల్గొన్న కామాక్షి ఆసక్తికర కామెంట్స్ చేసింది.

"నేను ఇందేలో నరేష్‌కు జోడీగా ఆరాధన పాత్రలో నటించాను. ఈ పాత్ర లేకపోతే ఈ కథే లేదు. ఈ సినిమా చూశాక మీ అందరికీ నా పాత్ర గుర్తుండిపోతుంది. విజయ్ సేతుపతి, శ్రీవిష్ణు, సుహాస్.. ఇలా చాలామంది హీరోలు అన్ని రకాల పాత్రలు చేసుకుంటూ వచ్చారు. హీరోయిన్లు అలా ఎందుకు చేయకూడదని ఓ సవాల్‌గా తీసుకుని ఈ పాత్ర చేశాను. ఇకనుంచి అయినా విభిన్న రకాల పాత్రలో పోషించే ప్రయత్నం చేస్తున్నాను. అలా ఈ ఐదేళ్ల నా ప్రయాణంలో చేసిన విరూపాక్ష, పొలిమేర మంచి పేరు తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం 'డెకాయిట్' చేస్తున్నాను. అలాగే ఓ పెద్ద ప్రాజెక్ట్‌లోనూ భాగం అయ్యాను. త్వరలోనే వివరాలను అధికారికంగా వెల్లడిస్తా. వీటితో పాటు 'పొలిమేర-3' షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాను" అని చెప్పుకొచ్చింది.



## ఆ హీరో కోసం బిగ్‌బాస్ ఇంట్లో నుంచి
# అయినా వెళ్లిపోతా..

బిగ్‌బాస్ షో అప్పుడే 11వ వారలోకి అడుగుపెట్టనుంది. అలాగే మరో నాలుగు వారాల్లో బిగ్‌బాస్ సీజన్ 9వ సీజన్ కూడా గ్రాండ్ ఫినాలేకి కూడా చేరుకోబోతుంది. ఇక ఈ వారం డబుల్ ఎలిమినేషన్‌లో భాగంగా నిఖిల్ ఇంటి నుంచి బయటకు రాగా.. మరికొద్ది గంటల్లో మరో కంటెస్టెంట్ గౌరవ్ కూడా ఎలిమినేట్ అవ్వనున్నట్లు సమాచారం. తాజాగా, ఓ ప్రోమో విడుదలైంది. ఇందులో నాగచైతన్య గెస్ట్‌గా వచ్చారు. ''నాకు యాక్టింగ్‌తో పాటు రేసింగ్ అంటే బాగా ఇష్టమని మీకు తెలుసు. నాలుగేళ్ల క్రితం ఇండియన్ రేసింగ్ లీగ్ అని ఓ ఫెస్టివల్ స్టార్ట్ అయ్యింది. అందులో హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ టీమ్‌కి నేనే ఓనర్‌ను అని అనగా.. నాకు తెలియకుండా ఎప్పుడు చేశావని నాగార్జున అడగ్గా.. చేశానులే అని ఆన్సర్ ఇచ్చాడు.
ఆ తర్వాత హౌస్‌మెట్స్ అందరికీ పరిచయం చేశారు. దీంతో చైతుని చూడగానే.. మీరంటే పిచ్చి అని రీతూ చెప్పింది. ఆ తర్వాత నాగ్ నేనంటే ఇష్టమని అన్నావుగా అని నాగార్జున చెప్పగా.. ఎప్పటికీ మీరు మీరే సార్ అని రీతూతెలిపింది. చైతూలో నీకు బాగా నచ్చిన విషయం ఏంటో చెప్పమని నాగ్ అడగ్గా... చైతూ సార్ కాళ్లు ఉంటాయి సార్, ఎంత తెల్లగా ఉంటాయో, శిల్పాన్ని చెక్కినట్లుగా ఉంటారు అంటుంది. ఆ శిల్పాన్ని చెక్కింది నేనే అని నాగ్ అనడంతో అంతా నవ్వేస్తారు. కార్తీక్ అనే పేరుంది కదా సార్.. నా బాయ్ ఫ్రెండ్ పేరు కార్తీక్ ఉండాలని కొన్ని రోజులు వెతికాను అని రీతూ చెప్పింది. అయితే మీ పేరు జెస్సీ కాదు కదా అని చైతూ సెటైర్ వేయడంతో అంతా నవ్వేస్తారు. ఆ తర్వాత నాగ్.. నిన్ను బైక్ మీద తీసుకుని వెళ్తాడని రీతూకి బంపర్ ఆఫర్ ఇస్తాడు. వెంటనే ఆమె ఆలోచించకుండా.. ఐయామ్ కమింగ్.. ఆయన కోసం ఎలిమినేట్ అయి ఇంట్లోంచి వచ్చేయడానికి ఓకే అని చేప్పేసింది. దీంతో షాక్ అయిన చైతు.. నువ్వు గెలిచినా కూడా తర్వాత నిన్ను నేను బైక్ మీద తీసుకెళ్తా అని అంటాడు. వీరిద్దరి మధ్య సంభాషణ చాలా ఫన్నీగా జరిగినప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.



## అలాంటి మేసేజ్‌లు నమ్మకండి



తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితి రావు హైదరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ''ఓ వ్యక్తి వాట్సాప్‌లో నా పేరుతోపాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకుని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని కొందరు నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ మెసేజ్‌లు చేసింది నేను కాదు. ఫొటోషూట్ లాంటి వాటి కోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నెంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా arhconnect ద్వారా తెలియజేయండి'' అని విజ్ఞప్తి చేశారు.

## 3డీ ఫార్మాట్‌లో 'అఖండ

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'అఖండ 2'. ఈ మూవీ గురించి చిత్ర బృందం సినీ అభిమానులకు ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. తాజాగా నిర్వహించిన 'అఖండ 2' బిగ్ రివీల్ ప్రెస్‌మీట్‌లో చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ... ఈ సీక్వెల్‌ను సాధారణ 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతిని పంచే సినిమాల్లో 'అఖండ 2' ఒకటిగా నిలవనుంది. 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమాను చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది అని టీమ్ ధీమా వ్యక్తం చేసింది. బోయపాటి మార్క్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు 3డీలో మరింత అద్భుతంగా ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, గతంలో సంచలనం సృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తోంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999